నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# హైదరాబాద్

బుధవారం 11 అక్టోబర్ 2023
WEDNESDAY, OCTOBER 11, 2023
HYDERABAD
పేజీలు PAGES : 20


## 18న మేడ్చల్‌లో సీఎం కేసీఆర్ సభ



18న జరుగబోయే సీఎం కేసీఆర్ సభకు గుండ్లపోచంపల్లి పరిధిలో స్థల పరిశీలన చేస్తున్న మంత్రి మల్లారెడ్డి

16

# కాంగ్రెస్‌లో కుంపట్లు

« రేవంత్‌రెడ్డి X కోమటిరెడ్డి »



- చిచ్చురేపిన ఇబ్రహీంపట్నం టికెట్
- మల్‌రెడ్డి కోసం టీపీసీసీ అధ్యక్షుడి పట్టు
- తన పార్లమెంటు పరిధిలో రేవంత్ పెత్తనమేందంటున్న కోమటిరెడ్డి
- ఇటీవల ఢిల్లీలో ఇద్దరు నేతల మధ్య తీవ్ర వాగ్వాదం

సెంటర్ స్ప్రెడ్‌లో..

- కల్వకుర్తి కాంగ్రెస్‌లోనూ కసిరెడ్డి పంచాయితీ
- ఢీ అంటే ఢీ అంటున్న సుంకిరెడ్డి - వంశీచంద్ వర్గాలు

**కాంగ్రెస్‌లో కుంపట్లు** రగులుతున్నాయి. నిత్యం నిప్పు – ఉప్పులా ఉండే టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి మధ్య మరో వివాదం వచ్చి పడింది. ఇబ్రహీంపట్నం టికెట్ ఇద్దరు నేతల మధ్య చిచ్చు పెట్టింది. మల్‌రెడ్డి రంగారెడ్డికి టికెట్ కోసం రేవంత్‌రెడ్డి హస్తినలో ప్రయత్నాలు చేస్తుండగా.. తన పార్లమెంటు పరిధిలో నీ పెత్తనమేందంటూ కోమటిరెడ్డి ఫైర్ అవుతున్నారు. ఇదే విషయమై హస్తిన వేదికగానే ఇద్దరు నేతల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగినట్లు తెలిసింది. ఇదిలా ఉంటే కల్వకుర్తి కాంగ్రెస్‌లోనూ కసిరెడ్డి పంచాయితీ నడుస్తోంది. ప్యారాచూట్ నేతకు టికెట్ ఇస్తే ఊరుకునేది లేదంటూ సుంకిరెడ్డి భగ్గుమంటున్నారు. కసిరెడ్డికి మద్దతుగా వంశీచంద్ రెడ్డి వర్గం ఉంటూ సుంకిరెడ్డి వర్గంతో ఢీ అంటే ఢీ అంటూ పోటాపోటీగా సమావేశాలు నిర్వహిస్తున్నారు.

**- సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, అక్టోబర్ 10 (నమస్తే తెలంగాణ)**



## • కాలేరుకే మద్దతు

**బాగ్‌అంబర్‌పేట** డివిజన్ బతుకమ్మకుంట న్యూగాంధీనగర్ మహవీర్ యంగ్‌మెన్స్ అసోసియేషన్ ప్రజలు ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌కు మద్దతు తెలుపుతూ మంగళవారం ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌కు మద్దతు లెటర్‌ను అందజేస్తున్న అసోసియేషన్ అధ్యక్షుడు ఎ.సత్యనారాయణ, ప్రతినిధులు వంశీ, కృష్ణారెడ్డి, నరేందర్, మహేందర్‌రెడ్డి, హనుమంతుయాదవ్, రాజు, సురేందర్, రాంచందర్, రసూల్, యాదయ్య, సత్యనారాయణ తదితరులు

**- అంబర్‌పేట, అక్టోబర్ 10**



# అ.. ఆ

## అభివృద్ధి.. ఆనందం

**మహానగరంలోని** నార్సింగి–నానాక్‌రాంగూడ సమీపంలో రహదారులకు ఇరువైపులా ప్రజలను ఆకట్టుకునే గ్రీనరీ చూపుతిప్పుకోనివ్వదు. ఇంకోవైపు చిన్నారులను సైతం ఆటలాడుకునేలా తీర్చిదిద్దిన చిత్రాలు చూపరులను కట్టిపడేస్తున్నాయి.



## హవాలా గుట్టు రట్టు

- నగరంలో ముమ్మర తనిఖీలు
- బంజారాహిల్స్‌లో రూ.3.35 కోట్లు పట్టివేత
- రెండో రోజు దొరికిన సొమ్ము రూ.5 కోట్లకుపైనే..
- రూ.12.15 లక్షల విలువైన మద్యం సీసాలు కూడా..

IV

## విద్యుత్ బస్సులన్నీ ఫుల్

### వంద శాతం ఆక్యుపెన్సీ నమోదు

- ఎయిర్‌పోర్టు పుష్పక్ బస్సుల కంటే తక్కువ చార్జీలు
- నగరానికి మరో వెయ్యి విద్యుత్ బస్సులు
- ఒలెక్ట్రా సంస్థతో ఆర్టీసీ యాజమాన్యం ఒప్పందం

2




## కెనడాలో ఉద్యోగమని 2.9 కోట్ల మోసం

- మొత్తం 38 మంది బాధితులు
- సీసీఎస్‌లో కేసు నమోదు



IV